ప్రజాశక్తి
శుక్రవారం 24 ఫిబ్రవరి 2023



మార్చి 5కి రెండో విడత రీ సర్వే పూర్తి

కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్



మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

జిల్లాలో చేపడుతున్న రెండో విడత రీ సర్వే మార్చి 5వ తేదీ నాటికి పూర్తి అవుతుందని కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ సిసిఎల్‌ఎకు వివరించారు. రెండో విడత రీసర్వేపై భూ పరిపాలన ప్రధాన కమిషనర్ జి.సాయిప్రసాద్, జిల్లా కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాల్లో రీ సర్వే మరింత వేగవంతం కావాలని జిల్లా కలెక్టర్లను ఆయన ఆదేశించారు. ప్రతి విడతలోనూ డ్రాఫ్ట్ ఆర్‌ఒఆర్‌లు రికార్డ్ చేయాలన్నారు. ఫైనల్ ఆర్‌ఒఆర్‌లు రికార్డు చేసి ఆర్‌డిఒ, తహశీల్దారు కార్యాలయాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. రీ సర్వేపై గ్రామసభలు నిర్వహించి వీడియోను తీసి ఆర్‌డిఒ కార్యాలయంలో ఉంచాలని ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నాలుగు గ్రామాలు మినహా, దాదాపు రెండో విడత పూర్తయిందన్నారు. రీ సర్వే వేగవంతం చేసేందుకు అన్ని చర్యలూ చేపట్టినట్లు చెప్పారు. ఆ నాలుగు గ్రామాల్లో రీ సర్వే మార్చి 5వ తేదీకి పూర్తిచేస్తామని తెలిపారు. సమావేశంలో భూ సర్వే ల్యాండ్ రికార్డుల శాఖ ఎడి కె.ప్రభాకరరావు, డి-సెక్షన్ పర్యవేక్షకులు సూర్యనారాయణ, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా ఆటంకాలే



లావేరు మండలం కొత్తకుంకాం వద్ద తవ్వి వదిలేసిన కాలువ

- 2009లో ప్రారంభమైన మడ్డువలస పనులు
- 78 శాతం పనులు చేసి 2020లో వైదొలిగిన పాత నిర్మాణ సంస్థ
- మిగిలిన పనుల పూర్తికి కొత్త నిర్మాణ సంస్థ ఎంపిక
- ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమలుతో పనులకు బ్రేక్

గొర్లె శ్రీరాములు నాయుడు మడ్డువలస రిజర్వాయర్ రెండో దశ పథకం 2009లో ప్రారంభమైంది. 13 ఏళ్లు పూర్తవుతున్నా నేటికీ పూర్తి కాని పరిస్థితి నెలకొంది. రిజర్వాయర్‌కు అడుగడుగునా ఆటంకాలే ఎదురవుతున్నాయి. రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగినప్పుడల్లా జిల్లాలోని పలు ప్రాజెక్టు పనులు రద్దు కావడం, కొత్త నిర్మాణ సంస్థలకు పని అప్పగించడం జరుగుతూ వస్తోంది. 2019 వరకు కాస్తా కూస్తో పనులు చేపట్టిన పాత నిర్మాణ సంస్థ అర్ధాంతరంగా విడిచిపెట్టేసింది. వైసిపి అధికారంలోకి వచ్చిన నిర్మాణ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం రద్దు చేసుకుంది. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఓ నిర్మాణ సంస్థకు మిగిలిన పనులను అప్పగించింది. తీరా పనులు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్న తరుణంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో పనులకు తాత్కాలికంగా బ్రేక్ పడింది.

ప్రజాశక్తి - శ్రీకాకుళం ప్రతినిధి

మడ్డువలస జలాశయం రెండో దశ పథకాన్ని నిర్మించాలని 2008లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. జనవరి 6, 2009లో రూ.57.87 కోట్లకు పరిపాలనా ఆమోదం కూడా తెలిపింది. జి.సిగడాం, పొందూరు, లావేరు, ఎచ్చెర్ల, మండలాల్లోని 24,954 ఎకరాలకు సాగునీరందించాలన్నది ఈ పథకం ప్రధాన ఉద్దేశం. దీంతో మొత్తం 21 గ్రామాలకు తాగునీరు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. పథకం నిర్మాణ బాధ్యతలను విశాఖపట్నానికి చెందిన పి.జె.ఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ టెండర్లలో రూ.47.3933 కోట్లకు దక్కించుకుంది. మార్చి 2, 2009న ఒప్పందం కుదుర్చుకుంది. ఒప్పందం ప్రకారం పనిని 24 నెలల కాలంలో పూర్తి చేయాల్సి ఉంది. అంటే మార్చి 2, 2011 నాటికే పనులు పూర్తయి రైతులకు సాగు నీరందించాల్సి ఉంది. ఒప్పంద కాలపరిమితులు పొడిగిస్తూ ప్రభుత్వం వరుసగా ఆరు పర్యాయాలు అవకాశం ఇచ్చింది. చివరిసారిగా కాలపరిమితిని జూన్ 30, 2018 వరకు పొడిగించింది. అధికారికి లెక్కల ప్రకారం 78.36 శాతం పనులు పూర్తయ్యాయి. మరో 21.64 శాతం పనులు మిగిలి ఉన్నాయి. ఒప్పందం విలువ రూ.47.393 కోట్లలో రూ.37.14 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం సంబంధిత నిర్మాణ సంస్థ పనులు నిలుపుదల చేసింది. దీంతో ప్రభుత్వం జులై 8, 2020లో సంబంధిత నిర్మాణ సంస్థతో ఒప్పందాన్ని ముగించింది.

కొత్త నిర్మాణ సంస్థకు పనులు అప్పగింత

రిజర్వాయర్ పనులు చేపట్టిన పిజెఆర్ కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఇప్పటివరకు 78.36 శాతం మేర పనులు పూర్తి చేసి వైదొలగింది. మిగిలిన 21.64 శాతం పనులు చేసేందుకు కొత్త నిర్మాణ సంస్థకు పనులు అప్పగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆదేశాలతో ఇంజినీరింగ్ అధికారులు మిగిలిన పనులకు కొత్త రేట్లకు అనుగుణంగా అంచనాలను రూపొందించి ప్రభుత్వానికి నివేదించారు. ప్రభుత్వం వాటికి ఆమోదం తెలిపి రూ.26.94 కోట్లను మంజూరు చేస్తూ 2022 ఏప్రిల్ 25వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. స్టేజ్-2లో అసంపూర్తిగా మిగిలిపోయిన పనులను పూర్తి చేసేందుకు హైదరాబాద్‌కు చెందిన డి అండ్ బి కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అప్పగించింది.

పనులు త్వరలో ప్రారంభిస్తాం

మడ్డువలస జలాశయం స్టేజ్-2లో మిగిలిన పనుల పూర్తికి హైదరాబాద్‌కు చెందిన ఓ నిర్మాణ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లో ఉండడంతో పనులు చేపట్టడానికి అవకాశం లేదు. ఎన్నికలు ముగిసిన వెంటనే పనులు ప్రారంభిస్తాం. మట్టి పనులు, ముఖ్యమైన నిర్మాణాలను వేసవి సీజన్‌లోనే తొలుత చేపడతాం. వర్షాకాలం ముగిసిన తర్వాత పూర్తి స్థాయిలో సిద్ధం చేస్తాం.

- పి.సుధాకరరావు,
కార్యనిర్వాహక ఇంజినీర్, ప్రత్యేక కట్టడాల విభాగం



నామినేషన్ దాఖలు చేస్తున్న రామకృష్ణ

స్వతంత్ర అభ్యర్థిగా 'ఆనెపు' నామినేషన్

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

స్థానిక సంస్థల శాసనమండలి స్థానానికి స్వతంత్ర అభ్యర్థి ఆనెపు రామకృష్ణ గురువారం నామినేషన్ దాఖలు చేశారు. తూర్పు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పిసిని చంద్రమోహన్‌తో కలిసి ఆయన కలెక్టరేట్‌లో రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ బి.నవ్యకు నామినేషన్‌ను అందించారు. ఇప్పటివరకు ఎమ్మెల్సీ ఎన్నికలకు రెండు నామినేషన్లు దాఖలైనట్లు రిటర్నింగ్ అధికారి బి.నవ్య తెలిపారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో తూర్పుకాపులే అత్యధికంగా ఉన్నప్పటికీ అధికార పార్టీ సీటు కేటాయించలేదని, అయితే కాపులంతా ఏకమయ్యేందుకు నిలబెట్టిన అభ్యర్థి రామకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించి, అధికార పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో సమస్యలపై మండలిలో ప్రస్తావిస్తానని అన్నారు. కార్యక్రమంలో సహాయ రిటర్నింగ్ అధికారి, డిఆర్‌ఒ ఎం.రాజేశ్వరి, సి-సెక్షన్ సూపరింటెండెంట్ ప్రకాశరావు, డిటి చక్రవర్తి, తదితరులు పాల్గొన్నారు.

బిసి సంక్షేమ కార్యాలయం ఎదుట అటెండర్ నిరసన

- ఎన్‌జిఒ నేతల జోక్యంతో వివాదానికి తెర
- ఎట్టకేలకు పోస్టింగ్



నిరసన తెలుపుతున్న అటెండర్ లక్ష్మి

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

డిబిసిడబ్ల్యుఒ తీరును నిరసిస్తూ బిసి సంక్షేమ శాఖ వసతిగృహంలో అటెండరుగా పనిచేస్తున్న పైడి లక్ష్మి ఆ శాఖ కార్యాలయం ఎదుట బైఠాయించి గురువారం నిరసన చేపట్టారు. ఉన్నతాధికారులు ఆదేశించినా వ్యక్తిగత కక్షతో డిబిసిడబ్ల్యుఒ ఎన్నికల కోడ్ సాకుతో తనకు పోస్టింగ్ ఇవ్వడం లేదని ఆమె వాపోయింది. ఎండలోనే బైఠాయించిన ఆమెను సమీప కార్యాలయాల ఉద్యోగులు, కలెక్టరేట్ వద్ద ఉన్న పోలీసులు నచ్చజెప్పి కార్యాలయం ఆవరణలోకి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఎపి ఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు హనుమంతు సాయిరాం అక్కడకు చేరుకున్నారు. కార్యాలయ అధికారులతో మాట్లాడి తక్షణమే కలెక్టర్ ఆదేశాలను అమలు చేయాలని కోరారు. మెడికల్ లీవ్ పూర్తి చేసుకున్న తర్వాత ఇచ్చే పోస్టింగ్ ఆర్డర్‌కు ఎన్నికల నియమావళి వర్తించదని సూచిస్తున్న జిఒ కాపీని వారికి అందించారు. దీనిపై స్పందించిన బిసి సంక్షేమ అధికారి అనురాధ కార్యాలయ సూపరింటెండెంట్‌తో మాట్లాడి పోస్టింగ్‌కు ప్రొసీడింగ్స్ తయారు చేయాలని సూచించారు. వాటిని కార్యాలయ ఉద్యోగులు జిల్లా డిబిసిడబ్ల్యు ఇంటి వద్దకు తీసుకెళ్లి సంతకం చేయించిన అనంతరం సాయిరాం లక్ష్మికి అందజేశారు. కారుణ్య నియామకం ద్వారా కింతలి వసతిగృహంలో లక్ష్మి అటెండరుగా పనిచేస్తున్నారు. ఆరు నెలల కిందట అక్కడ చదువుతున్న విద్యార్థులకు ఆమె ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టరు ఆదేశాల మేరకు అప్పట్లో శాఖాపరమైన విచారణ చేపట్టిన బిసి సంక్షేమశాఖాధికారి అనురాధ గతేడాది మేలో ఆమెను సస్పెండ్ చేశారు. సస్పెన్షన్ అనంతరం ఆమెను కింతలి వసతిగృహంలో కాకుండా పొందూరు వసతిగృహానికి మార్చారు. అక్కడ విధుల్లో చేరకపోవడంతో చేసేది లేక శ్రీకాకుళం పోస్టుమెట్రిక్ వసతిగృహానికి మార్చారు. అక్కడా విధుల్లో చేరని లక్ష్మి మూడు నెలలుగా మెడికల్ లీవులోకి వెళ్లారు. అప్పట్నుంచి తాను సస్పెన్షన్ గురైన కింతలి బిసి సంక్షేమ వసతిగృహంలోనే తిరిగి నియమించాలని ఉన్నతాధికారులను అభ్యర్థించారు. ఉన్నతాధికారులు అందుకు అంగీకరించకపోవడంతో గత సోమవారం స్పందనలో కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. బిసి సంక్షేమ అధికారి వేధిస్తున్నారని, తనకు కారుణ్య మరణానికి అనుమతివ్వాలని వినతిపత్రం అందజేశారు. దీంతో స్పందించిన కలెక్టర్ తక్షణమే ఆమెకు పోస్టింగ్ ఇవ్వాలని బిసి సంక్షేమాధికారి అనురాధను ఆదేశించారు. ఎన్నికల కోడ్ ఉందని ఆమెకు ఉత్తర్వులు ఇవ్వకుండా దాటవేస్తూ వచ్చారు. ఎప్పటికీ పోస్టింగ్ రాకపోవడంతో బాధితురాలు లక్ష్మి నిరసన చేపట్టారు.

ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించాల్సిందే

డ్వామా పీడీ జి.వి చిట్టిరాజు

ప్రజాశక్తి- ఆమదాలవలస

జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికీ ఉపాధి హామీ పనులు చూపించాల్సిందేనని జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి.వి.చిట్టిరాజు సిబ్బందిని ఆదేశించారు. గురువారం మండలంలోని చిట్టివలస పంచాయతీ పరిధిలో అమృత్ సరోవర్ చెరువు పనులను పీడీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూలీలతో రెండు పూటలా పనులు చేయించాలని, సగటు వేతనం రూ.250 తగ్గకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. వంద రోజులు పని కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. ఉన్నతాధికారులు నిర్దేశించిన లక్ష్యాల మేరకు అన్ని పంచాయతీల్లోనూ పనులు జరగాలని, ప్రతి పంచాయతీలోనూ కనీసం 200 మంది కూలీలకు తగ్గకుండా పనులు కల్పించాలని ఆదేశించారు. లక్ష్యాల సాధనలో వెనుకబడిన సిబ్బందిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. మండల స్థాయిలో సిబ్బంది అందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ ఎం.రేణుక, ఎపిఒ అప్పల నరసమ్మ, టెక్నికల్ అసిస్టెంట్లు పి.సుధాకర్, సుజాత, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

కిడ్నీ భూతాన్ని తరిమికొట్టాలి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా



మాట్లాడుతున్న జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం లీగల్

ఉద్దానం ప్రాంతాన్ని ఎన్నో ఏళ్లుగా పట్టి పీడిస్తున్న కిడ్నీ భూతాన్ని తరిమికొట్టేందుకు ప్రభుత్వాలతో పాటు సామాజిక, స్వచ్ఛంద సంస్థలు కలిసికట్టుగా ముందుకు రావాలని శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా పిలుపునిచ్చారు. గురువారం జిల్లా జడ్జి ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్దాన ప్రాంత ప్రజలు అందరూ విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. ప్రాథమిక స్థాయిలోనే కిడ్నీ వ్యాధిని గుర్తిస్తే కొంతవరకు మరణాల రేటు నివారించేందుకు అవకాశం ఉంటుందన్నారు. సామాజిక, మానవతా దక్పథంతో శ్రీకాకుళం జిల్లా న్యాయవ్యవస్థ అంతా కలిసికట్టుగా ఉద్దానం ప్రాంతంలోని కిడ్నీ ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ పెద్దఎత్తున అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఇప్పటివరకు జిల్లా న్యాయ స్థానం ఆధ్వర్యంలో మూడు మండలాల్లో మూడు వైద్య శిబిరాలు, మూడు న్యాయ విజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేశామని, తద్వారా కిడ్నీ వ్యాధి బారిన పడకుండా ఉండేందుకు ఉద్దానం ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. మానవతా వాదులంతా ముందుకొచ్చి ఉద్దానానికి పూర్వవైభవం వచ్చేలా కృషి చేయాలని ఆయన కోరారు. ఉద్దానం ప్రాంతంలో ఉన్న వారంతా విధిగా వైద్య పరీక్షలు చేసుకోవాలని, కిడ్నీ వ్యాధి సోకిన వ్యాధిగ్రస్తులు అందరూ వైద్యులు సూచించిన మందులు విధిగా వాడాలని ఆయన సూచించారు. ఈ నెల 25న సోంపేట మండలం బట్టికల్లూరు, హరిపురం గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఈ రెండు గ్రామాలే కాకుండా పరిసర ప్రాంతాల ప్రజలు వచ్చి పరీక్షలు చేయించుకోవచ్చన్నారు. వైద్య పరీక్షలే కాకుండా మందులు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

మార్చి 18న ప్రత్యేక లోక్ అదాలత్

మార్చి 18న మెగా లోక్ అదాలత్ ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా జడ్జి జునైద్ అహ్మద్ మౌలానా చెప్పారు. ఇందులో కుటుంబ సమస్యలు ఏమైనా ఉంటే వాటిని పరిష్కరించుకోవాలని తెలిపారు. భార్యాభర్తలు తమ సమస్యలు పరిష్కరించుకొని కుటుంబంతో సంతోషంగా జీవితాన్ని కొనసాగించాలన్నారు. ఇందుకు న్యాయవాదులు, కక్షిదారులు సహకరించాలని ఆయన కోరారు. సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి, డిఎల్ఎస్ఎ కార్యదర్శి సన్యాసినాయుడు పాల్గొన్నారు.

విపత్తు సమయంలో అప్రమత్తం

ఆర్‌డిఒ శాంతి

ప్రజాశక్తి- ఎచ్చెర్ల, పొందూరు

విపత్తుల సమయంలో ప్రాణనష్టం జరుగకుండా అందరి సహకారం అవసరమని రెవెన్యూ డివిజనల్ అధికారి బి.శాంతి అన్నారు. పరిశ్రమల్లో ప్రమాదాలపై అవగాహనకు చిలకపాలెంలోని నాగార్జున అగ్రికం లిమిటెడ్‌లో గురువారం క్లోరిన్ గ్యాస్ లీకేజీ అయితే తీసుకోవాల్సిన చర్యలపై అరిణాం అక్కివలస, పొందూరు మండలం కేశవదాసుపురం ప్రజలను అప్రమత్తం చేస్తూ మాక్ డ్రిల్ గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రమాదాలు సంభవించినప్పుడు ఎలాంటి ప్రాణ నష్టం జరుగకుండా వైద్యం, రెవెన్యూ, తదితర శాఖలు సహాయ సహకారాలు అందించాలన్నారు. అగ్నిమాపక సిబ్బంది చేరుకొని మంటలు అదుపులోకి తీసుకువచ్చేందుకు తమ వంతు పాత్ర పోషించారు. సంఘటనలో క్షతగాత్రులను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రథమ చికిత్స చేసి అక్కడ నుండి కొంత మందిని ఆంబులెన్స్‌పై మెరుగైన వైద్యం కోసం జిల్లా ఆస్పత్రికి తరలించే చర్యలు చేపట్టారు. క్లోరిన్ గ్యాస్ వ్యాపించకుండా అగ్నిమాపక శాఖ నీరు స్ప్రిట్టింగ్ చేసి ప్రమాద ప్రాంతాన్ని అదుపులోకి తీసుకొచ్చారు. కేశవదాసుపురం గ్రామంలో ఎన్ఎసియల్ సిబ్బంది ఆటోపై క్లోరిన్ గ్యాస్ వ్యాప్తిపై ప్రచారం చేసి గ్రామ ప్రజలను అప్రమత్తం చేశారు. అనంతరం నిర్వహించిన సమావేశానికి పరిశ్రమలశాఖ సేఫ్టీ అధికారి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. డిఎస్‌పి మహేంద్ర, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శంకర్‌నాయక్, అగ్నిమాపకశాఖ అధికారి వీరభద్రరావు, ఎన్‌డిఆర్‌ఎఫ్, పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ ఉమామహేశ్వరరావు, మున్సిపల్ కార్పొరేషన్ డిఇ రమణమూర్తి, జాతీయ విపత్తుల నిర్వహణ శాఖ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ పి.రాము, మెడికల్ ఆఫీసర్ అప్పారావు, రవాణాశాఖ ఎంవిఐ గంగాధర్, ఎన్ఎసియల్ ఉపాధ్యక్షులు కె.శేషగిరిరావు, జనరల్ మేనేజర్ కె.శ్యాంప్రసాద్, డిజియం పిఎస్ వి.ఎస్.ఎన్.వర్మ, సేఫ్టీ మేనేజర్ వెంకటరాజు పాల్గొన్నారు.

మహారాజశ్రీ అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాకుళం కోర్టులో
O.S. No: 50/2022

Between :**Bevara Padmaja Rani** --Plaintiff
And: **Bevara Sangam Naidu & 3 Others** --Defendants

To, D4. Bevara Neelannaidu S/o Appala naidu,Aged 45 years, R/o ABC Peta, Ahobalacharyulu peta, (village), uppenavalasa (Post), Burja (Mandalam) Srikakulam (District).

ఇందుమూలంగా మీకు తెలియజేయునది ఏమనగా పైన తెలిపిన ప్రతివాదులు పైన అదనపు సీనియర్ సివిల్ జడ్జి శ్రీకాకుళం వారి కోర్టులో ఇంజక్షన్ దావా నెం.**O.S.NO. 50/2022** వాది వేసినది, పెండింగ్ లో ఉన్నది. పై దావాలో మీ హాజరు కొరకు **తేది 17-03-2023** న ఉన్నది. మీరు స్వయంగా గాని అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి వద్ద పై **తేదిన ఉ॥10.30గం॥** లకు హాజరు కావలసినదిగా తెలియజేయడమైనది. అట్లు కాని ఎడల మీ పరోక్షముగా కేసును నిర్ణయించబడును అని మీకు తెలియ జేయడమైనది.

అన్నెపు సత్యనారాయణ,
వాది తరుపు అడ్వకేట్, శ్రీకాకుళం,
సెల్. 9440347646.

IN THE HONOURABLE COURT OF THE PRINICIPAL DISTRICT JUDGE AT SRIKAKULAM
E.P. No.36/2017 in A.A. No.779/2011

Between: **M/s. Shriram Transport Finance Company Ltd.,** Narasanna peta Branch, Rep. by its Power of Attorney Holder Sri. Bonu Venkata Ravi Sankar. **--DHR**
And :
1. S.Tavitinaidu, 2. B. Satyam --JDRs
To
1. S.Tavitinaidu, s/o Bhusayya, aged 46 years, D.No. 1-14, Bodlapadu Colony, Vykuntapuram Village, Burja Mandal, Srikakulam District.
2. B.Satyam, s/o Appa Rao, aged 42 years, D.No. 2-38, Korlakota Main Road,Amadala valasa Mandal, Srika kulam District.

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ అస్థిని పై నెంబరు అవార్డు సొమ్ము రాబట్టే నిమిత్తము **శ్రీరామ్ ట్రాన్స్ పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్, నరసన్నపేట శాఖ** వారు **E.P** అమలుపరచి యున్నారు. పై కోర్టు వారు అమలు నిమిత్తం దిగువ షెడ్యూల్ గల ఆస్తిని వేలం వేయడానికి ఆర్డర్ వేసి యున్నారు. కావున దిగువ గలా షెడ్యూల్ అస్తినకు బహిరంగముగా వేలం వేయబడును. **పై కోర్టులో తేది 09-03-2023 ఉ: 10:30 నిమిషాల నుండి సా:5:00 గంటల** మధ్యకాలంలో బహిరంగంగా వేలం వేయ బడును. కావున ఆసక్తిగల ఆసాములు బహిరంగముగా వేలం లో పాల్గొనవచ్చునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

SCHEDULE OF THE IMMOVABLE PROPERTY OF JDR-1

District:- Srikakulam Sub-Division:- Srikakulam, S.R.O. :- Amadalavalasa,Panchayat:- Vykuntapuram, village:- Vykunt apuram, Nature of Property :- Wet Land SurveyNo.20/1,2,3,4,6,7,84/1,5,6,24/7, 8,9,11,16,20,25/5,6,7,10,11, 12,13,15,16,17,18, 20, 27/12 ,15,16,23, 28/1, 29/1,2, 30/20, 37/8, 39/10, 44/7, 47/4, 47/22, 69/33, 34,74/1,2, 72/1 Total Extent:- **AC 8.32 cents with following boundaries:**
Boundaries:
EAST: All full extents
SOUTH: All full extents
WEST: All full extents
NORTH : All full extents

PV. RAMANA DAYAL
ADVOCATE,
ILLISPURAM,SRIKAKULAM.
CELL NO. 9849171366.

IN THE HONOURABLE COURT OF PRINCIPAL SENIOR CIVIL JUDGE AT SRIKAKULAM
IP.No: 1/2023

Between: **Pallapothula Venkata Ramana,** --Petitioner/Plaintiff
And: **Girada Venkata Ramana & 32 Others** --Respondents

TO, (01) Girada Venkata Ramana, S/o late Lakshmu Naidu, aged about 40 years, Hindu, Cultivation, resident of Door No.7-41, Subbapeta Village, Sarubujjili Mandal, Srikakulam District.
(02) Gandivalasa Upendra, S/o Govinda Rao, aged about 32 years, Hindu, Cultivation, resident of Door No.1-120, Kothakota Village,Sarubujjili Mandal, Srikakulam District.
(03) Yarabati Srinivasa Rao, S/o late Appanna, aged about 40 years, Hindu, Cultivation, resident of Door No.1-121, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(04) Gandivalasa Trinadha Rao, Father's name is not known to the petitioner, aged about 48 years, Hindu, Cultivation, resident of Door No.1- 125, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(05) Mamidi Surya Narayana, Father's name is not known to the petitioner, aged about 55 years, Hindu, Cultivation, resident of Door No.1- 127, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(06) Mamidi Narayana Rao, Father's name is not known to the petitioner, aged about 55 years, Hindu, Cultivation, resident of Door No.1- 129, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(07) Nemalipuri Govinda Rao, Father's name is not known to the petitioner, aged about 50 years, Hindu, Cultivation, resident of Door No.1- 130, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(08) Easa Sankarayya, S/o Chitteyya, aged about 30 years. Hindu, Cultivation, resident of Door No.1-132, Kothakota Village. Sarubujjili Mandal, Srikakulam District.
(09) Gandivalasa Parvathi, W/o Ramana, aged about 53 years, Hindu, Household duties, resident of Door No.1-135. Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(10) Kagithapalli Narayana, Father's name is not known to thepetitioner. aged about 65 years, Hindu, Cultivation, Door No.1-137, Kothakota Village. Sarubujjili Mandal, Srikakulam District.
(11) Kagithapalli Venku Naidu, S/o Govinda Rao, aged about 42 years. Hindu, Cultivation, resident of Door No.1-138, Kothakota Village, Sarubujjili Mandal. Srikakulam District.
(12) Maheswaram Kaleswara Rao, S/o Kalidas, aged about 45 years, Hindu. Cultivation, resident of Door No.1-140, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(13) Bodasingi Govinda Rao, S/o Narayana Rao, aged about 37 years. Hindu, Cultivation, resident of Door No.1-143, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(14) Mutcheti Yuva Raju, Father's name is not known to the petitioner, aged about 45 years, Hindu, Busines, resident of Door No.8-9- 114/2, Nandikonda Colony, Sarubujjili Junction and Mandal, Srikakulam District.
(15) Pedada Jogulamma, Husband's name is not known to the petitioner, aged about 30 years, Hindu, Household duties, resident of Door No.8-9-114/8, Nandikonda Colony, Sarubujjili Junction and Mandal, Srikakulam District.
(16) Pothuraju Mohana Rao, S/o Seethappadu, aged about 42 years, Hindu, Cultivation, resident of Door No.1-149, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(17) Talada Tavitamma, W/o late Tirupathi Rao, aged about 28 years, Hindu, Household duties, resident of Door No.1-147, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(18) Talada Chinna Rao, S/o late Venkati, aged about 42 years, Hindu, Cultivation, resident of Door No.1-155, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(19) Gandivalasa Lakshmana Rao, Father's name is not known to the petitioner, aged about 50 years, Hindu, Business, resident of Door No.1- 152, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(20) Muddada Lakshmu Naidu, Father's name is not known to the petitioner, aged about 42 years, Hindu, Cultivation, resident of Door No.1- 10, Chiguruvalasa Village, Sarubujjili Mandal, Srikakulam District.
(21) Meesala Lakshmana, Father's name is not known to the petitioner, aged about 38 years, Hindu, Cultivation, resident of Telikipenta Village, Sarubujjili Mandal, Srikakulam District.
(22) Sasupalli Kurimi Naidu, Father's name is not known to the petitioner, aged about 42 years, Hindu, Cultivation, resident of Door No.1-110, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(23) Tulugu Prasad, Father's name is not known to the petitioner, aged about 40 years, Hindu, Cultivation, resident of Door No.3-419, Subhadrapuram Village, Sarubujjili Mandal, Srikakulam District.
(24) Bali Rama Rao, Father's name is not known to the petitioner, aged about 50 years, Hindu, Cultivation, resident of Door No.1-159, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(25) Balijepalli Kiran Kumar, S/o late Narasinga Rao, aged about 24 years, Hindu, Business, resident of Door No.1-119, Pathinavari Veedhi, Amadalavalasa Municipality, Srikakulam District.
(26) Garla Bhushannaidu, Father's name is not known to the petitioner, aged about 56 years, Hindu, Cultivation, resident of Door No.1- 112, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(27) Kagithapalli Nagamma, W/o late Ramanayya, aged about 58 years, Hindu, Household duties, resident of Door No. 1-111, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam District.
(28) Keerthi Linga Raju, Father's name is not known to the petitioner, aged about 48 years, Hindu, Business, resident of Door No.1-180, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam district.
(29) Tanni Govinda Rao, Father's name is not known to the petitioner, aged about 36 years, Hindu, Business, resident of Door No.1-181, Kothakota Village, Sarubujjili Mandal, Srikakulam district.
(30) T.V.K.Reddy, S/o Satya Narayana Reddy, aged about 52 years, Hindu, Business, resident of Door No.7-41, Main Road, Palakonda Town and Mandal, Parvathipuram Manyam District.
(31) S.V.Satyanarayana, S/o Surya Narayana Reddy, aged about 55 years, Hindu, Business, resident of Door No.5-37. Dabalavari Veedhi. Amadalavalasa Municipality, Srikakulam District.
(32) K.V.Santhosh Reddy, S/o Satya Narayana Reddy, aged about 48 years, Hindu, Business, resident of Door No.5-3-8. Dabalavari Veedhi. Amadalavalasa Municipality, Srikakulam District.
(33) M.Surya Narayana Reddy, S/o Atchi Reddy, aged about 50 years, Hindu, Business, resident of Door No.5-3-9. Dabalavari Veedhi. Amadalavalasa Municipality, Srikakulam District.

పై నెంబర్ గల ఐపిలో పిటిషనర్ తనను ఇన్‌సాల్వెంట్(Insolvent) Declar చేయమని కోరుతూ పై నెంబర్ పిటిషన్ దాఖలు చేసి యున్నారు. ఇందు విషయమై ఎవరికైనా ఎటువంటి అక్షేపణలు అభ్యంతరములు ఉన్నను పైకోర్టులో **తేదీ 07-03-2023 తేదీన ఉ॥ 10.30 గం॥లకు** హాజరై మీ యొక్క అక్షేపణలు తెలియజేయవలేను అట్లు కాని పక్షంలో మీ పరోక్షమున తీర్మానించమగునని ఈ నోటీసు ద్వారా మీకు తెలియజేసున్నాము.

// By Court Order //

బొడిగి రమణారావు,
బొడిగి వీర వెంకట శ్రీహరిష్ కుమార్
అడ్వకేట్స్, ఆమదాలవలస,
శ్రీకాకుళం జిల్లా,
ఫోన్:9441095784,7390605928


ప్రశంసాపత్రం అందజేస్తున్న రాహుల్‌కుమార్ రెడ్డి

రక్తదాతలు ప్రాణ ప్రదాతలు

సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - టెక్కలి రూరల్

రక్తదాతలు ముందుకొచ్చి ప్రాణాపాయంలో ఉన్న వారికి అవసరమైన రక్తం అందించి, ప్రాణదాతలుగా నిలవాలని సబ్ కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం టెక్కలి డివిజనల్ పశుసంవర్ధకశాఖ కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం అన్నది అన్నింటికన్నా మహాదానమని అన్నారు. ఆపదలో ఉన్న వారిని రక్షించేందుకు రక్త నిల్వలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. మానవతా దృక్పథంతో ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి అందరిలో స్ఫూర్తి నింపాలని సూచించారు. పశు సంవర్ధకశాఖ సామాజిక స్పృహతో చేపట్టిన కార్యక్రమంతో మిగతా శాఖల వారు రక్త సేకరణ చేసి, జిల్లాలో రక్తం నిల్వలు పెంచాలన్నారు. కార్యక్రమంలో పశుసంవర్ధకశాఖ జెడి ఎం.కిషోర్, డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జయరాజ్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రఘునాథరావు, లఖినేని కిరణ్‌కుమార్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


సిబ్బందితో మాట్లాడుతున్న లక్ష్మీతులసి

అలసత్వం వహిస్తే చర్యలు

టెక్కలి డివిజన్ ఉప వైద్యాధికారి లక్ష్మీతులసి

మెళియాపుట్టి: అలసత్వం వహించిన సిబ్బందిపై చర్యలు తప్పవని టెక్కలి డివిజన్ ఉప వైద్యాధికారి లక్ష్మీతులసి హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆమె విలేకరులతో మాట్లాడుతూ మండలానికి చెందిన గిరిజన గర్భిణిని ఇటీవల చాపర ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కుటుంబ సభ్యులు తీసుకొచ్చారని, ఆ సమయంలో ఆస్పత్రి సిబ్బంది లేకపోగా, తాళం వేసి ఉందని అన్నారు. దీంతో వైద్య సిబ్బందిపై గిరిజన సంఘం నాయకులు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారని అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం పిహెచ్‌సిని సందర్శించి సమీక్షించామని అన్నారు. ఆస్పత్రిలో నాడు-నేడు పనులు చేపడుతున్న సమయంలో డెలివరీలు చేయడం కష్టంగా ఉందని, అందుకు పాతపట్నం ఆస్పత్రికి రిఫర్ చేశామని వైద్యులు హేమంత లక్ష్మి వివరణ ఇచ్చారని తెలిపారు. ఈ నివేదిక కలెక్టర్‌కు అందజేస్తానన్నారు. అనంతరం అలసత్వం వహించిన సిబ్బంది మెమోలు జారీ చేశామన్నారు. ఆస్పత్రి సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని ఆదేశించారు.

ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

ఎపిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సరస్వతి

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

ఉద్యమాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయని, ప్రభుత్వం ఉపాధ్యాయులపై అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరిపై పోరాటాలకు సిద్ధం కావాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర క్యాదర్శి దవళ సరస్వతి అన్నారు. గురువారం ఎపిటిఎఫ్ ఆధ్వర్యాన కోటబొమ్మాళి, జలుమూరు శాఖల ఉపాధ్యాయులు ఎంఇఒ కార్యాలయ ఆవరణలో ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తక్షణమే సిపిఎస్‌ను రద్దు చేయాలని, పాత పెన్షన్ విధానం పునరుద్ధరించాలని, 12వవ వేతనసవరణ సంఘాన్ని వెంటనే నియమించాలని, ఉపాధ్యాయులను భోధరేతర పనులు నుంచి తప్పించాలని, పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలను మంజూరు చేయాలి అని డిమాండ్ చేశారు. గురుకుల, కెజిబివి పాఠశాలల్లో కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని కోరారు. అనంతరం తహశీల్దార్ జామి ఈశ్వరమ్మకు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎల్.కరుణాకర్, బి.నేతాజీరావు, చల్ల కేశవరావు, శివప్రసాద్, జివి.రమణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

రణస్థలం : టీచర్స్ సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ దశలవారీగా తమ పోరాట కార్యక్రమాలను ఉధృతం చేస్తుందని జిల్లా అధ్యక్షులు మజ్జి మదన్మోహన్ అన్నారు. రణస్థలం, లావేరు మండలాల ఎపిటిఎఫ్ నాయకులు స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యారంగంపై ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాల వల్లే ఉపాధ్యాయులు ఎవరు ఎక్కడ ఏం చేస్తున్నారో తెలియని పరిస్థితి, గందరగోళంగా మారిందన్నారు. ప్రభుత్వం సిపిఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. అలాగే 12వ వేతన సవరణ సంఘాన్ని వెంటనే నియమించాలన్నారు. ఉపాధ్యాయులకు బోధ నేతర పనులు అప్పగించరాదన్నారు. రణస్థలం మండలం ప్రధాన కార్యదర్శి సిహెచ్.కోటేశ్వరరావు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మూడు డిఎలు మంజూరు చేయాలన్నారు. ప్రతినెలా ఒకటవ తేదీకి జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 3,4,5 తరగతుల విలీనం రద్దు చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్లు, కెజిబివిల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్ష, కార్యదర్శులు బొంతు అప్పలనాయుడు, సిహెచ్.కోటేశ్వరరావు, బి.జగదీశ్వరరావు, ఎం.భుజంగరావు, టి.విజయ్ కుమార్, పున్నాన నరసింహులు నాయుడు, డి.రాఘవనాయుడు, పి.రామ కృష్ణ, బి.రమణారావు, బి.సూర్యనారాయణ పాల్గొన్నారు.


కోటబొమ్మాళి : వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

పొందూరు: ఉపాధ్యాయులపై, విద్యారంగంపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్య ధోరణిని వీడి సమస్యలు పరిష్కారానికి ఉపాధ్యాయుల సత్తా ప్రభుత్వానికి చూపాలని ఎపిటిఎఫ్ సీనియర్ నాయకులు దండా సూరిబాబు అన్నారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఎపిటిఎఫ్ నిర్వహిస్తున్న దశలవారీ ఉద్యమంలో భాగంగా పాత తాలూకా కేంద్రం పొందూరులో ధర్నా నిర్వహించారు. ఉపాధ్యాయుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారంలోను ప్రభుత్వం చొరవ చూపకపోవడం దారుణమని సంఘ నాయకులు అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మదన్‌మోహన్, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.రమణారావు, డి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.విజయ్‌కుమార్, సంఘం నాయకులు పి.తిరుమలరావు, రఘుబాబు, కె.వెంకటరావు పాల్గొన్నారు.

లక్ష్యాల పేరుతో ఒత్తిడి తగదు


ఆందోళన చేస్తున్న పోస్టల్ ఉద్యోగులు

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

తపాలా శాఖలో ప్రతినెలా రకరకాల లక్ష్యాలతో పేరుతో ఉద్యోగులను ఉన్నతాధికారులు వేధింపులకు గురి చేస్తున్నారని ఎన్ఎఫ్‌పిఇ, ఎఫ్ఎన్‌పిఒ నాయకులు గణపతి, బాబూరావు ఆరోపించారు. జిల్లాలో కేంద్రంలోని పోస్టాఫీసు ఎదుట గురువారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత నెల 28న దేశవ్యాప్తంగా ఒకే రోజు కోటి కొత్త ఖాతాలు తెరవాలని లక్ష్యాలు విధించారని అన్నారు. మళ్లీ ఈ నెల 9,10 తేదీల్లో 7.5 లక్షల సుకన్య సమృద్ధి ఖాతాలు తెరవమని లక్ష్యాలు విధించారని పేర్కొన్నారు. ఇవి చాలవన్నట్టు ఈ నెల 20 నుంచి 24 వరకు ప్రతి పోస్టాఫీసు పరిధిలో 50 ఖాతాలు తెరవాని లక్ష్యాలు ఇచ్చారని చెప్పారు. రాష్ట్రంలోని తపాలాశాఖ ఉన్నతాధికారులు అత్యుత్సాహంతో లక్ష్యాలు ఇచ్చి కింది స్థాయి ఉద్యోగులను మానసికంగా ఇబ్బందికి గురిచేస్తున్నారని వాపోయారు. మానసిక ఒత్తిడి కారణంగా ఇటీవల మచిలీపట్నంలోని పామర్రు బజారు సబ్ పోస్టుమాస్టర్ అధికారుల వేధింపులతో గుండెపోటుతో మృతి చెందారని ఆవేదన వ్యక్తం చేశారు. పెరుగుతున్న అధికారుల వేధింపులకు నిరసనగా ఎపి పోస్టల్ ఉద్యోగుల సంఘాలు ఐక్యంగా ఉద్యమించేందుకు సిద్ధపడినట్టు తెలిపారు. ఉన్నతాధికారుల నిరంకుశ వైఖరిలో మార్పు రాకపోతే వచ్చే నెల 9న విజయవాడలోని చీఫ్ పోస్ట్‌మాస్టర్ జనరల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వేణుగోపాలరావు, రాంబాబు, రమేష్, ఢిల్లేశ్వరరావు పాల్గొన్నారు.


రోడ్డుకు అడ్డంగా వేసిన కంచె

అండర్ టన్నల్‌కు మరమ్మతులు

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

ప్రజాశక్తి- ఆమదాలవలస

పట్టణంలోని రైల్వే అండర్ టన్నల్ రహదారిని తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్పటికప్పుడు నీరు చేరి బురదమయంగా మారుతూ వాహనదారులు, ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని తాత్కాలికంగా మార్చి 4 వరకు మూసివేస్తున్నట్లు చెప్పారు. మరమ్మతులు పూర్తిచేసి మళ్లీ పునరుద్ధరిస్తామని తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్ని గమనించి రైల్వే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ నెల 6 'మేలు కంటే అవస్థలే ఎక్కువ' అనే శీర్షికతో ప్రజాశక్తి కథనంతో అధికారులు స్పందించి మరమ్మత్తులు చేపట్టడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

వ్యాను బోల్తా : 15 మందికి గాయాలు

ప్రజాశక్తి- టెక్కలి రూరల్/నందిగాం

నందిగాం మండలం సొంటినూరు గ్రానైట్ క్వారీ సమీపంలో వ్యాను బోల్తా పడటంతో 15 మంది గాయపడ్డారు. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండగా, నలుగురికి తీవ్ర గాయాలు అయ్యాయి. పది మంది స్వల్ప గాయాలతో బయటపడ్డారు. వివరాలిలా ఉన్నాయి. టెక్కలి మండలం గంగువాడకు చెందిన వారు గ్రానైట్ క్వారీలో పనికి వెళ్తున్నారు. సొంటనూరు వద్ద వ్యాను బోల్తా పడటంతో గంగువాడ గ్రామానికి చెందిన వాన కృష్ణమూర్తి, జి.సిమ్మన్న గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లోటెక్కలి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం శ్రీకాకుళం రిమ్స్‌కు తరలించారు. ఇద్దరు టెక్కలి జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నందిగాం ఎస్ఐ మహ్మద్ అలీ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐఎఫ్‌బి కంపెనీకి 'ఫోరం' జరిమానా

ప్రజాశక్తి- శ్రీకాకుళం లీగల్

ఐఎఫ్‌బి వాషింగ్ మిషన్ కంపెనీపై వినియోగదారుల కమిషన్ భారీ నష్టపరిహారం చెల్లించాలని జిల్లా వినియోగదారుల కమిషన్ రఘుపాత్రుని చిరంజీవి గురువారం తీర్పు చెప్పారు. కేసు పూర్వపరాలు పరిశీలిస్తే... శ్రీకాకుళంలోని సౌందర్య సోపిలో అనుపోజు శ్రీనివాసరావు 2019లో రూ.33 వేలు చెల్లించి వాషింగ్ మిషన్ కొనుగోలు చేశారు. ఈ వాషింగ్ మిషన్ నాలుగేళ్ల పాటు వారంటీ ఉంటుందని తెలియజేశారు. ఆ ప్రకారంగా బిల్లు తీసుకొని కొనుగోలు చేశారు. ఆ తర్వాత వాషింగ్ మిషన్ మరమ్మతులకు గురైంది. ఆథరైజ్డ్ సర్వీస్ సెంటర్ ఫిర్యాదు చేసి మరమ్మతులుచేయించారు. ఆ తర్వాతా మరమ్మతులకు గురికావడంతో మళ్లీ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి ఫిర్యాదు చేశారు. అయినా పట్టించుకోకపోవడంతో శ్రీనివాసరావు వినియోగ దారుల ఫోరం కమిషన్‌ను ఆశ్రయించారు. పూర్వపరా లు పరిశీలించిన తర్వాత వినియోగదారుల కమిషన్, సభ్యులు తీర్పు వెలువరించారు. ఈ కేసులో సేవా లోపం ఉందని భావించి వినియోగదారుడు శ్రీనివాస రావుకు రూ.33 వేలు చెల్లించాలని, అలాగే నష్టపరిహారం కింద రూ.50 వేలు చెల్లించాలని, కోర్టు ఖర్చులు నిమిత్తం మరో రూ.పది వేలు చెల్లించాలని తీర్పునిచ్చారు. ఈ తీర్పు ఇచ్చిన 45 రోజుల్లో చెల్లించా లని, లేని పక్షంలో 9 శాతం వడ్డీతో చెల్లించాలని తీర్పు చెప్పారు. ఫిర్యాదు దారిన తరుపున న్యాయవాది దుంపల రమణారావు కేసును వాదించారు.


పోలీసులకు ఫిర్యాదు చేస్తున్న నాయకులు

లచ్చన్నపై అనుచిత వ్యాఖ్యలు తగవు

ప్రజాశక్తి- సోంపేట

కీర్తిశేషులు గౌతు లచ్చన్నపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మందస మండలం బేతాళపురానికి చెందిన బత్తిన లక్ష్మణరావుపై చర్యలుతీసుకోవాలని శ్రీశయన సంక్షేమ సంఘం నాయకులు గురువారం డిమాండ్ చేశారు. సోంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గౌతు లచ్చన్న కుటుంబ సభ్యులపై గతంలో అనేక సందర్భాల్లో లక్ష్మణరావు వ్యాఖ్యలు చేశారని, 20న వైసిపి పార్టీ సమావేశంలో మరోసారి కించపరుస్తూ హేళనగా మాట్లాడిన తీరు అనేకమంది స్వాతంత్ర సమరయోధుల కుటుంబాలు మనోభావాలు దెబ్బతీసేవిగా ఉన్నాయని అన్నారు. ఆయనపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు చేసిన వారిలో నాయకులు దీనబంధు, దానయ్య, బి.తాతయ్య, బి.వెంకటరమణ, బి.తులసయ్య, పి.కృష్ణారావు, బి.మోహన్, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులుగా అన్వేష్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం


అన్వేష్

మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యులు ప్రత్తి విజయ్‌కుమార్ తనయుడు ప్రత్తి అన్వేష్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ వైసిపి ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై పలువురు వైసిపి నాయకులు హర్షం వ్యక్తం చేశారు. అన్వేష్ పార్టీకి చేసిన సేవలకు గుర్తింపుగా ఈ పదవిని కట్టబెట్టారు. మానవ హక్కుల సెల్ సభ్యునిగా, ఆంధ్రా బాపిస్టు చర్చి యూత్ అధ్యక్షులుగా అన్వేష్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. తనకు పదవి ఇచ్చినందుకు సిఎం జగన్, స్పీకర్ సీతారాం, మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, సీదిరి అప్పలరాజు, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, సాయిరాజ్, రాజ్యలక్ష్మికి అన్వేష్ కృతజ్ఞతలు తెలిపారు.

పార్టీ నమ్మకాన్ని బాధ్యతతో నిర్వహిస్తా


ప్రజాశక్తి- ఇచ్ఛాపురం


తాడి ఆదిరెడ్డి

పార్టీ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని బాధ్యతతో నిర్వహిస్తానని వైసిపి ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులు తాడి ఆదిరెడ్డి అన్నారు. జిల్లాకు సంబంధించి 19 విభాగాల అధ్యక్షులను ప్రకటించిన నేపథ్యంలో ప్రచార విభాగం జిల్లా అధ్యక్షులుగా ఈయన ఎంపికయ్యారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పార్టీ, ప్రభుత్వ విధానాన్ని దిగువస్థాయి వరకు తీసుకువెళ్లడానికి శక్తి వచంన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లా ప్రచారవిభాగం అధ్యక్షునిగా తనను నియమించిన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు జగన్, మంత్రులు ధర్మాన, సీదిరి అప్పలరాజు, కాయల వెంకటరెడ్డి, ధర్మాన కృష్ణదాస్, పిరియా సాయిరాజ్, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

డిఆర్‌యుసిసి సభ్యునిగా సూర్యప్రకాష్

ప్రజాశక్తి- ఇచ్ఛాపురం


సూర్యప్రకాశరావు

డివిజన్ రైల్వే సలహా సంఘం సభ్యుని (డిఆర్‌యుసిసి)గా ఇచ్ఛాపురానికి చెందిన కట్టా సూర్యప్రకాశ రావును నియమిస్తూ రైల్వే ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రెండేళ్ల పాటు ఈ పదవిలో ఈయన కొనసాగనున్నారు. ఖుర్దా, వాల్తేరు, సంబల్‌పూర్ డివిజన్ పరిధిలో ఈ పదవి ఉంటుందని తెలిపారు. ఈయన గతంలో ఐదు సార్లు ఖుర్దా డివిజన్ పరిధిలో డిఆర్‌యుసిసి సభ్యునిగా బాధ్యతలు చేపట్టారు. తనకు ఈ అవకాశం ఇచ్చిన రైల్వే అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌లో పాసింజర్ రైలు నిలిపేందుకు కృషి చేస్తానని అన్నారు. స్టేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని సూర్యప్రకాష్ తెలిపారు.

'విప్రో'కు 18మంది ఎంపిక

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్


ఎంపికైన విద్యార్థులతో అధ్యాపకులు

నగరంలోని కాకినాడ ఆదిత్య డిగ్రీ కళాశాలలో విప్రో సంస్థ నిర్వహించిన క్యాంపస్ ఎంపికల్లో 18 మంది చోటు దక్కించుకున్నారు. ఈ మేరకు ఎంపికైన విద్యార్థులను కాకినాడ ఆదిత్య డిగ్రీ కో-ఎడ్యుకేషన్ కళాశాల ప్రిన్సిపల్ ఎన్.వి.వేణుగోపాల్ అభినందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులకు అత్యున్నత కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యా సంవత్సరంలో ఇప్పటికీ 20 కంపెనీల క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించగా, 250 మంది విద్యార్థులు వాటిలో చోటు దక్కించుకున్నారని పేర్కొన్నారు. వారిలో అత్యధికంగా ఇన్ఫోసిస్ సంస్థలో 196 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. కళాశాలలో డిగ్రీ మొదటి సంవత్సరం నుంచి క్యాంపస్ ఇంటర్వ్యూలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. విప్రో సంస్థకు ఎంపికైన విద్యార్థులకు ఏడాది రూ.2.5 లక్షల ప్యాకేజీతో పాటు బిట్స్ పిలాని నుంచి ఎంటెక్ చేసే అవకాశం కల్పిస్తున్నట్టు పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల అకాడమిక్ డైరెక్టర్ బి.ఇ.వి.ఎల్.నాయుడు, కాకినాడ ఆదిత్య విద్యాసంస్థల చైర్మెన్ ఎన్.శేషారెడ్డి, సెక్రటరీ సుగుణారెడ్డి, డైరెక్టర్ చక్రవర్తి అభినందించారు.


జీడి మొక్కలను పరిశీలిస్తున్న మాధవీలత

జీడి తోట పరిశీలన

సోంపేట: మండలంలోని పత్రకొండ గ్రామంలో జీడి తోటలను మండల ఉద్యానవన శాఖ అధికారి మాధవిలత గురువారం సందర్శించారు ఈ సందర్భంగా సీజనల్‌గా వచ్చే తెగుళ్లు, వాటి నివారణలపై రైతులకు అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారుల సూచనల పాటిస్తూ చీడ, పీడల నుంచి రక్షణ పొందాలన్నారు. ఈ సందర్భంగా జీడిని ఆశించే పలు తెగుళ్ల, వాటి నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రైతులు కేశవరావు, శాంతయ్య, తదితరులు పాల్గొన్నారు.

దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్

నగరంలోని పాతశ్రీకాకుళంలో బగ్గాం ధర్మారావు స్మారకార్థం శిష్టకరణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోలుమహంతి ఉమామహేశ్వరరావు 30 మంది పేదలకు దుప్పట్లు, పంచెలు, చీరెలు, పళ్లు, మిఠాయిలు, నగదు గురువారం అందజేశారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్టు డాక్టర్ శ్రీనివాస్ పట్నాయక్, వినీల బాయ్‌పట్నాయక్, బురిడి గౌరీశంకర్, కర్నేని హరిబాబు, దివ్యచరణ్ పట్నాయక్, సుంకరి లక్ష్మీనారాయణ, బుడుమూరు శ్రీనివాసరావు పాల్గొన్నారు.


దుస్తులను పంపిణీ చేస్తున్న ఉమామహేశ్వరరావు

వైసిపి అనుబంధ విభాగాల అధ్యక్షుల నియామకం

ప్రజాశక్తి- శ్రీకాకుళం అర్బన్/జలుమూరు

వైసిపి అనుబంధ విభాగాలకు నూతన అధ్యక్షులను నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఆదేశాలు జారీ చేసింది. యువజన విభాగానికి శ్రీకాకుళం నియోజకవర్గానికి చెందిన మెంటాడ స్వరూప్‌ను నియమించారు. అలాగే మహిళా విభాగానికి టెక్కలికి చెందిన చింతాడ మంజుకు స్థానం కల్పించారు. రైతు వాభాగానికి అంబటి శ్రీనివాసరావు, బిసిసెల్ అధ్యక్షునిగా ఎం.రమణమూర్తి, ఎస్‌సి సెల్ విభాగానికి పొన్నాడ రుషి, ఎస్‌టి సెల్ అధ్యక్షునిగా పాతపట్నంకు చెందిన గురంటి అప్పన్న, మైనార్టీ విభాగానికి మహమ్మద్ ఆలీ బేగ్, వికలాంగుల విభాగానికి అట్టాడ మురళీ మోహనరావు, క్రిస్టియన్ మైనార్టీ విభాగానికి ప్రతి అన్వేష్, డాక్టర్స్ విబభానికి చింతాడ వరుణ్, గ్రీవెన్స్ సెల్ అధ్యక్షునిగా రొక్కం సూర్య ప్రకాశరావు, పబ్లి సిటీ విభాగానికి తాడి ఆదిరెడ్డి, విద్యార్థి విభాగానికి మార్పు పృథ్వీ, చేనేత విభాగానికి మంచు చంద్రయ్య, వైఎస్ఆర్ సేవాదళ్ పతివాడ గిరీశ్వరరావు, వైఎస్ఆర్ టియుసి విభాగానికి ఎన్ని ధనంజయ, పంచాయతీరాజ్ విభాగానికి జలుమూరు మండల సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షులు, పాగోడు సర్పంచ్ దామ మన్మథరావు, వాణిజ్య విభాగానికి బెల్లాల శ్రీను, సాంస్కృతిక విభాగానికి ఉప్పరవల్లి ఉదయ్‌కుమార్‌లను నియమించారు. శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం, రెవెన్యూ మంత్రి ధర్మాన ప్రసాదరావు, జెడ్‌పి చైర్‌పర్సన్ పిరియా విజయ, నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్‌లకు మన్మథరావు కృతజ్ఞతలు తెలిపారు.


స్వరూప్


మన్మథరావు

వైసిపిలో మత్స్యకారుల చేరిక

సంతబొమ్మాళి: మండల కేంద్రంలోని తొమ్మిది మత్స్యకార కుటుంబాలు టిడిపి నుంచి వైసిపిలో చేరాయి. వారికి ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ పార్టీ కండువాలు వేసి, పార్టీలోకి గురువారం సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ శ్రీలక్ష్మి జగన్నాథస్వామి ఆలయ నిర్మాణం కోసం ఈ నెల 16న అచ్చెన్నాయుడు విరాళం ఇస్తామని పిలిచి, పార్టీ కండువాలు బలవంతంగా వేశారని అన్నారు. సిఎం జగన్‌కు తాము రుణపడి ఉంటామని అన్నారు. పార్టీ అభ్యున్నతికి తాము కృషి చేస్తామని అన్నారు. వైసిపిలో చేరిన వారిలో వార్డు మెంబరు గాయత్రీ మల్లేశు, మండల భాస్కరరావు, గాయత్రీ నారాయణ, కారుణ్య జాదవ్, కారుణ్య ఉమాపతి, కారుణ్య దీనబంధు, ధవళ అర్జున, కారుణ్య సింహాద్రి, బెనియ నారాయణ, కేశవలు ఉన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పి.వసంతరెడ్డి, కెల్లి జగన్నాయకులు, ఎన్.భీమా రావు, పి.రామకృష్ణ, సతీష్ తదితరులు పాల్గొన్నారు.


పార్టీ కండువా వేస్తున్న దువ్వాడ శ్రీనివాస్

టవర్ మంజూరుపై హర్షం

కంచిలి: మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామంలో బిఎస్ఎన్ఎల్ టవర్ ఏర్పాటు చేసేందుకు అనుమతులు మంజూరైనట్లు ఎంపిటిసి మాదిన విమల, మాజీ సర్పంచ్ మాదిన రామారావ్ తెలిపారు. ఈ మేరకు గురువారం విలేకరులతో మాట్లాడారు. గ్రామంలో సెల్ సిగ్నల్స్ లేక గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్న విషయాన్ని ఎంపీ రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే అశోక్ దష్టికి తీసుకువచ్చారు. వారి కృషి మేరకు ఐటిడిఎ ఆధ్వర్యంలో గ్రామంలో సెల్ టవర్ నిర్మించేందుకు అనుమతులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇందుకు కషి చేసిన ఎంపీ, ఎమ్మెల్యేకు కతజ్ఞతలు తెలియజేశారు.

గ్రంథాలయం ఆకస్మిక తనిఖీ

లావేరు : లావేరు శాఖాగ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.కుమార్‌రాజా గురువారం ఆకస్మికంగా సందర్శించారు. గ్రంథాలయం ఆవరణలో మనం- మన గ్రంథాలయం లో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఆదివారమూ శాఖాగ్రంథాలయాల్లో చదవడం మాకిష్టం కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ప్రతి విద్యార్థీ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అలాగే మనం మన గ్రంథాలయం, గ్రంథాలయంలో చిల్డ్రన్స్ క్లబ్, గ్రంథాలయాల్లో పుస్తక ప్రదర్శన విద్యార్థులు వినియోగించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థీ చదువుకొని మంచి ఉద్యోగాలు సంపాదించుకో వాలన్నారు. అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయాధికారి మురపాక శ్రీనివాసరావు, గ్రంథాలయ సహాయ కులు ఎ.గడ్డియ్య విద్యార్థులు పాల్గొన్నారు.


మొక్కను నాటుతున్న కుమార్‌రాజా


కోటబొమ్మాళి : ఎర్రన్న ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న అచ్చెన్న, రామ్మోహన్‌నాయుడు

చిరస్మరణీయుడు ఎర్రన్నాయుడు

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్న, ఎంపీ రామ్మోహన్‌నాయుడు

ప్రజాశక్తి- కోటబొమ్మాళి

కేంద్ర మాజీ మంత్రి, కీర్తిశేషులు కింజరాపు ఎర్రన్నాయుడు చిరస్మరణీయుడని టిడిపి రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపీ రామ్మోహన్‌నాయుడు అన్నారు. గురువారం నిమ్మాడలో ఎర్రన్నాయుడు 66వ జయంతి నిర్వహించారు. తొలుత ఎర్రన్న కాంస్య విగ్రహానికి గజమాల వేశారు. ఎర్రన్న ఘాట్‌పై కుటుంబసభ్యులు, టిడిపి నాయకులు పూలమాలలేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎర్రన్నాయుడు చూపిన మార్గం అనుసరణీయమని అన్నారు. ఆయన ఆయన సాధనకు అందరూ కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎర్రన్నాయుడు భార్య విజయలక్ష్మి, విజయ చాముండేశ్వరి, శ్రీశ్రావ్య, ప్రభాకరరావు,హరివరప్రసాద్, మాజీ మంత్రి గౌతు శివాజీ, గౌతు శిరీష, గుండ లక్ష్మీదేవి, చౌదరి బాబ్జీ, సురేష్, రామకృష్ణ, శ్రీనివాస్, జి.లక్ష్మణరావు, డి.సింహాద్రి, బోయిన గోవిందరాజులు,బి.రమేష్, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నిమ్మలో ఎర్రన్న ఘాట్ వద్ద టిడిపి నాయకులు, సామాజిక వేత్త మామిడి గోవిందరావు పాల్గొని నివాళ్లర్పించారు.

పలాస: పలాస టిడిపి కార్యాలయంలో ఎర్రన్నాయుడు 66వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ ఎర్రంనాయుడు సేవలు చిరస్థాయిగానిలిచిపోయాయని కొనియాడారు. ఉద్దానం ప్రజల దాహార్తి తీర్చడానికి కేంద్ర గ్రామీణ ఉపాధి మంత్రి హోదాలో ఉద్దాన మంచినీటి పథకానికి శ్రీకారం చుట్టి ఉద్దానం ప్రజలకు భగీరథుడు అయ్యారని, ఎన్నో మారుమూల గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించారని, దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందారని గుర్తు చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ సాకుతో ఎర్రన్న విగ్రహానికి ముసుగులు తొడగడం బాధాకరమని అన్నారు. నాయకులు వజ్జ బాబూరావు, ఎల్.కామేశ్వరరావు, పి.విఠల్‌రావు, జి.సూర్యనారాయణ, జి.కృష్ణారావు,కె.సురేష్, బి.నాగరాజు, నవీన్, జి.కె.నాయుడు, అంబటి కృష్ణమూర్తి, చక్రధర్, అప్పారావు, తమ్మినాన ధనుంజయ, చంద్రరావు, సత్యం పాల్గొన్నారు.

మందస: హరిపురం టిడిపి కార్యాలయంలో ఎర్రన్నాయుడు జయంతి నిర్వహించారు. టిడిపి నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు.

సోంపేట: కీర్తిశేషులు కె.ఎర్రన్నాయుడు ఆశయాలు కొనసాగిద్దామని టిడిపి మండల నాయకులు పిలుపునిచ్చారు. ఎర్రన్నాయుడు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి, నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు సూరాడ చంద్రమోహన్, మధు, బి.శ్రీకాంత్, సోమేశ్వరరావు, దున్న సత్యం, అప్పలస్వామి, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.


శ్రీకాకుళం అర్బన్: చిత్రపటం వద్ద నివాళ్లర్పిస్తున్న లక్ష్మీదేవి

శ్రీకాకుళం అర్బన్ : జిల్లాను ప్రగతి పథంలో నడిపించడంలో ఎర్రన్నాయుడు కృషి ఎప్పటికీ చెరిగిపోదని మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. నగరంలోని టిడిపి కార్యాలయంలో ఎర్రన్నాయుడు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. వంశధార ఎడమ కాలువ పలాస వరకు తీసుకెళ్లడంలోను, జాతీయ రహదారి విస్తరణలోను ఆయన కీలకంగా వ్యవహరించారు. కార్యక్రమంలో నగర టిడిపి అధ్యక్షులు మాదారపు వెంకటేష్, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతు సుధాకర్, నగర ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఎం.జె.బాబు, తోనింగి వెంకన్నయాదవ్, మీడియా కో-ఆర్డినేటర్ జామి భీమశంకర్ పాల్గొన్నారు.

బార్ అసోసియేషన్ హాల్‌లో ఎర్రన్న చిత్రపటానికి అధ్యక్షులు బెజ్జిపురపు ఫాల్గుణరావు, రాష్ట్ర బార్ కౌన్సిల్ మెంబరు గేదెల వాసుదేవరావు, అనిల్‌కుమార్ గోర, వై.మురళీమోహనరావు పూలమాలలు వేశారు.

నేత్రాలపై అప్రమత్తం

రణస్థలం: నేత్రాలపై అప్రమత్తంగా ఉండాలని కళ్యాణి కంటి ఆస్పత్రి డాక్టర్ కళ్యాణి అన్నారు. మండల కేంద్రంలో కళ్యాణి కంటి ఆస్పత్రి ఆధ్వర్యాన గురువారం ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. కళ్యాణి 85 మంది నేత్రాలకు వైద్య పరీక్షలు నిర్వహించి అందులో 19 మందికి శస్త్రచికిత్సకు ఎంపిక చేశారు. అనంతరం శ్రీకాకుళం శంకర్ ఫౌండేషన్ నేత్ర ఆస్పత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ ఎక్కువ మంది జీవితం చీకటి మయం కావడానికి కంటి శుక్లాలు కారణమని అన్నారు. వయసు పెరుగుతున్న కొద్దీ ఈ సమస్య వచ్చే అవకాశాలు పెరుగుతాయి. కంటి ఆరోగ్యం, చూపు కోసం కంటి శుక్లం శస్త్రచికిత్స తర్వాత నేత్రాలను జాగ్రత్తగా చూసుకోవడం ముఖ్యమన్నారు. సాధారణంగా ఈ శస్త్రచికిత్స జరిగిన తర్వాత కొంత విశ్రాంతి తీసుకుని అదే రోజు ఇంటికి వెళ్లవచ్చు. ఏవైనా సమస్యలు ఉంటేనే వైద్యులకు చూపించాలన్నారు.


బస్సులో వెళ్తున్న రోగులు



మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

వైసిపి బలోపేతానికి కృషి

ప్రజాశక్తి- సంతబొమ్మాళి

సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహ సారథులు, కన్వీనర్లు సమన్వయంతో పని చేసి పార్టీ బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. గురువారం సంతబొమ్మాళి-1, గోవిందపురం సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, గృహ సారథులు, వార్డు మెంబర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సచివాలయ వ్యవస్థ ద్వారా నేరుగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. అర్హత, ప్రామాణికంగా, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నామన్నారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి పాలవసంత్ రెడ్డి, పిఎసిఎస్.చైర్మన్ కెల్లి జగన్నాయకులు, ఎంపిపి ప్రతినిధి ఎం.అప్పారావు, పి.రామకృష్ణ, భీమారావు, సతీష్, రెయ్య రామిరెడ్డి, కె.లక్ష్మి, ఎస్.రాజారావు, తదితరులు పాల్గొన్నారు.



ప్రారంభిస్తున్న స్పీకర్ సీతారాం

రైస్ మిల్లు ప్రారంభం

బూర్జ : లాభేక్షతో కాకుండా సేవా దృక్పథంతో వ్యాపారాన్ని నిర్వహించాలని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని డొంకలపర్తలో నూతనంగా నిర్మించిన స్వామి అయ్యప్ప రైస్ మిల్లును గరువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రస్తుతం రైతుల పండించిన పంటలకు కొనుగోలు చేసే బాధ్యతను రైస్ మిల్లులకు అప్పగించిందని తెలిపారు. రైతుల నమ్మకాన్ని ఎల్లప్పుడూ చురుగొనాలని రైస్‌మిల్ యజమాని టంకాల కూర్మినాయుడుకు సూచించారు. కార్యక్రమంలో వైసిపి మండల నాయకులు ఖండాపు గోవిందరావు, జెడ్‌పిటిసి రామారావు, ఎంపిపి దీప, సర్పంచ్ వి.ప్రభావతి, గుమ్మడి రాంబాబు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

ఇచ్ఛాపురం: మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం అమలు తీరుపై సీడాప్ ఎపి చైర్మన్ శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి గురువారం ఆకస్మిక తనిఖీ పరిశీలించారు. లొద్దపుట్టి ప్రభుత్వా పాటశాలలో పిల్లలకు వడ్డిస్తున భోజన పదార్థాల నాన్యత పరిశీలించారు. మోనూ ప్రకారం భోజన పదార్ధాలు అందిస్తున్నారా? లేదా! పరిశీలించారు.

సచివాలయం తనిఖీ

ఇచ్ఛాపురం: ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళి అమలు తీరుపై ఎంపిడిఒ రామారావు గురువారం సచివాలయాన్ని తనిఖీ చేశారు. తులసిగాం, కొఠారి, ధర్మాపురం, ఈదుపురం సచివాలయ సిబ్బంది పని తీరును పరిశీలించారు.



జీవామృతం తయారు చేస్తున్న సభ్యులు

జీవామృతం తయారీ

సంతబొమ్మాళి : జీవామృతంతో అధిక దిగుబడులు సాధించవచ్చునని ప్రకృతి వ్యవసాయ సభ్యులు ఉష అన్నారు. మండలంలోని లక్ష్మీపురం క్లస్టర్ సవరపేట యూనిట్ గోదవలసలో కూర్మారావు అనే రైతు పలు పంటలకు 40 లీటర్ల జీవామృతాన్ని గురువారం తయారు చేశారు. జీవామృతంతో మొక్క ఎదుగుదలకు పోషకాలు పెరుగుదల ఉంటుందని తెలిపారు.

లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే చర్యలు

జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి మీనాక్షి



మాట్లాడుతున్న డిఎంహెచ్‌ఒ మీనాక్షి

ప్రజాశక్తి- నరసన్నపేట

గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షల చట్టం ప్రకారం ప్రభుత్వ, ప్రయివేటు స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి బొడ్డేపల్లి మీనాక్షి హెచ్చరించారు. నరసన్నపేట సామాజిక ఆస్పత్రిని గురువారం సందర్శించిన ఆమె, గర్భిణుల స్కానింగ్ వివరాలు, రికార్డులను పరిశీలించారు. రోజువారీ స్కానింగ్‌లకు సంబంధించి ఫారం-ఎఫ్‌ను ప్రతి నెలా 20వ తేదీ లోగా ఆన్‌లైన్ చేసి జిల్లా వైద్యారోగ్యశాఖ కార్యాలయానికి పంపించాలని సూచించారు. స్కానింగ్ రికార్డులో రిమార్క్స్ కాలమ్‌లో స్కానింగ్ చేసే వైద్యుల సంతకం తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. పిసిపిఎన్‌డిటి చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు రుజువైతే రెండు నుంచి ఐదేళ్ల వరకు జైలు శిక్ష, రూ.రెండు లక్షల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. మొదటి తప్పిదానికి జైలు శిక్ష జరిమానా, రెండోసారి అదే జరిగితే వైద్యుల మెడికల్ కౌన్సిల్ రిజిస్ట్రేషన్ రద్దు చేయనున్నట్లు హెచ్చరించారు. కార్యక్రమంలో ఆస్పత్రి సూపరింటెండెంట్ జయశ్రీ, జిల్లా మాస్ మీడియా అధికారి పైడి వెంకటరమణ, డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ వాన సురేష్ కుమార్, ఆఫీస్ సూపరింటెండెంట్ రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులు విధుల బహిష్కరణ

ఆమదాలవలస : తెలంగాణ రాష్ట్రంలోని రంగారెడ్డి జిల్లా న్యాయవాది నారపాటి సురేంద్రపై జరిగిన దాడికి నిరసనగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు కనితి విజయలక్ష్మి ఆధ్వర్యాన గురువారం సభ్యులు విధులను బహిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేసి రక్షణ కల్పించాలన్నారు. నిందితుడిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని నినాదాలు చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు పైడి వరాహనరసింహం, తమ్మినేని అన్నంనాయుడు, బుర్లె సీతారాం, కూన రమణ, వాడవలస రాజేశ్వరరావు, రమణమూర్తి పాల్గొన్నారు.



ఆందోళన చేస్తున్న న్యాయవాదులు

మహిళల భద్రతపై అవగాహన

పలాస: తాత్కాలిక ఆకర్షణలకు లోను కాకుండా తల్లిదండ్రుల ఆకాంక్షలకు అనుగుణంగా చక్కగా చదువుకుని ముందుకు సాగాలని స్ఫూర్తి పోలీసు బృందం సభ్యులు విద్యార్థులను కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మహిళల భద్రతపై అవగాహన కలిగించారు. ఆకతాయిలు ఇబ్బందులకు లోనుచేస్తే తల్లిదండ్రులకు, అధ్యాపకులకు, పోలీసు వారికి వెంటనే తెలియజేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసు బృంద సభ్యులు బి.అనూష, టి.కుసుమలత, ఇ.ఈశ్వరి, ఎం.కుమారి, కె.జీవరత్నం, వి.రవి, సత్తిరాజు, జంగమయ్య, మురళి, కళాశాల ప్రిన్సిపల్ బాడ వెంకటమోహన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు కొండల మధుబాబు, తమ్మినేని వాసుదేవరావు, తమ్మినాన పాపారావు, అధ్యాపకులు పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న పోలీసులు

విసిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి- టెక్కలి

అనంతపురం జిల్లా శ్రీకృష్ణదేవరాయ వర్సిటీ విసిపై చర్యలు తీసుకోవాలని జనవిజ్ఞాన వేదిన జిల్లా ఆధ్యక్షులు కుప్పిలి కామేశ్వరరావు ఒక ప్రకటనలో కోరారు. యూనివర్సిటీ స్థాయి విద్యార్థుల్లో అశాస్త్రీయమైన ఆలోచనలు రేకెత్తించే విధంగా హోమాలు, పూజలు నిర్వహించుకోవాలనే వారు టిక్కెట్ రూపంలో డబ్బులు చెల్లించాలని చెప్పడం దారుణమని తెలిపారు. విసిపై తక్షణం చర్యలు తీసుకోవాలని కామేశ్వరరావు కోరారు.

ఆకట్టుకున్న హరికథ

ప్రజాశక్తి- కవిటి

మండలంలోని బెజ్జిపుట్టుగ గ్రామంలోని శ్రీచక్ర పెరుమాళ్ స్వామి డోలోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. వేడుకల్లో భాగంగా బుధవారం రాత్రి కర్నూలు జిల్లా తాడికొండకు చెందిన సాయిరాం భాగవతార్ చెప్పిన హరికథ ఆహూతులను అలరించింది. అనంతరం ఇచ్ఛాపురం గ్రామానికి చెందిన శ్రీ మణికంఠ మ్యూజికల్ ఈవెంట్ ప్రదర్శించిన డాన్స్ ఉర్రూతలూగించింది.

పలువురు ఆర్థికసాయం

జలుమూరు : ఇటీవల కోటబొమ్మాళి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ సంపతిరావు మల్లేశ్వరరావు కుటుంబానికి తనతో పాటు హైదరాబాదులో కలిసి పనిచేసిన పోలీసులు ఎస్ఐ పి.పారినాయుడు, కరవంజ సర్పంచ్ జుత్తు నేతాజీ ద్వారా గురువారం ఆర్థిక సహాయం అందజేశారు. మల్లేశ్వరరావు భార్య లలిత కుమారి, తండ్రి రామారావుకు రూ.60 వేల చొప్పున రూ.1.20 లక్షలు అందజేశారు. వీరితోపాటు సంపతిరావు, సింహాచలం, కృష్ణంరాజు, కర్రి, చక్రధరరావు ఉన్నారు.

సోంపేట : మండలంలోని జింకిభద్ర గ్రామానికి చెందిన కళాకారుడు నరసింహమూర్తి ఇటీవల మృతి చెందాడు. తోటి కళాకారులు పిలక సోమేశ్, దేవేంద్రనాథ్ పండా తదితరులు నరసింహమూర్తి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. గురువారం నరసింహమూర్తి కుటుంబ సభ్యులకు రూ.15వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో తోటి కళాకారులు పాల్గొన్నారు.



సోంపేట : ఆర్థికసాయం అందజేస్తున్న కళాకారులు



పరామర్శిస్తున్న అచ్చెన్నాయుడు

అచ్చెన్నాయుడు పరామర్శ

సంతబొమ్మాళి : మండలంలోని మేఘవరం పంచాయతీ పాతమేఘవరానికి చెందిన టిడిపి కార్యకర్తలు గుంటు రామారావు, బైపల్లి ప్రకాష్ కుటుంబాలను రాష్ట్ర అధ్యక్షులు, ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు గురువారం పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలు అడిగి తెలుసుకున్నారు. ఈయన వెంట టిడిపి పార్లమెంటరీ కార్యదర్శి నౌపాడ సత్యనారాయణ, మండల అధ్యక్షుడు జీరు భీమారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుక్కళ్ల శ్రీనివాసరావు, సూరాడ భీమారావు, మాజీ సర్పంచ్ పరపటి రాజశేఖర్, కుచెట్టి భానుప్రకాష్, బెండి అరుణ్‌కుమార్, ఎస్.దాసురాజు పాల్గొన్నారు.

శివాజీ...

పలాస : మందస మండలం వీరభద్ర గ్రామానికి చెందిన టిడిపి నాయకులు మామిడి తాతారావు తండ్రి గవరయ్య ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి గౌతు శివాజీ మృతుని కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయనతో పాటు టిడిపి సీనియర్ నాయకులు జి.కె.నాయుడు, బావన దుర్యోధన, ముడుమంచి నవీన్‌కుమార్ ఉన్నారు.



నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్న తేజేశ్వరరావు

నిత్యావసర సరుకుల పంపిణీ

ప్రజాశక్తి- మెళియాపుట్టి

మండలంలో దీనబంధుపురంలో బుధవారం విద్యుత్ షార్ట్‌సర్క్యూట్ కారనంగా హరిపురం పున్నయ్య ఇల్లు, సోమయ్య, జన్ని పోలయ్య, జన్ని సుందరమ్మ పశువుల శాలలు, హరిపురం రామారావుకు చెందిన మినీ కోత మిషన్ మంటల్లో పూర్తిగా కాలిపోయాయి. విషయం తెలుసుకున్న విద్యావేత్త సిరిపురం తేజేశ్వరరావు గ్రామానికి వెళ్లి బాధిత కుటుంబాలను గురువారం పరామర్శించారు. అనంతరం బాధిత కుటుంబాలకు తన వంతు సాయంగా నిత్యవసర సరుకులను వారికి అందజేశారు. కార్యక్రమంలో సరాలి సర్పంచ్ పడాల షణ్ముఖరావు, సిరిపురం మిత్ర బృంద సభ్యులు పాల్గొన్నారు.



బహుమతిని అందజేస్తున్న గోవిందరావు

'సజ్జల'ను కలిసిన 'కోట'

ఆమదాలవలస : రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని వైసిపి నాయకులు కోట గోవిందరావు అమరావతిలోని ఆయన క్యాంప్ కార్యాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితి, చేపడుతున్న కార్యక్రమాలను ఆయనకు వివరించారు. నియోజకవర్గానికి సంబంధించిన పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు. అలాగే రాజకీయ సమస్యలపై ఆయనకు వివరించినట్లు చెప్పారు. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేయాలని సజ్జల సూచించినట్లు గోవిందరావు తెలిపారు. ఈ భేటీలో కోట జస్వంత్ కుమార్, పైడి జనార్ధనరావు ఉన్నారు.